SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 2
## (తెలుగు మీడియం)
## పార్టు - ఎ & బి

**తరగతి : 9)** **(గరిష్ఠ మార్కులు: 40)** **(సమయం : 2.45 గం॥**

**మార్కులు: 30** **పార్టు - ఎ** **సమయం: 2 గం॥**

*సూచనలు:*

*1. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*

*2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*

*3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*

*4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి, ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

*సెక్షన్ - 1*

*సూచనలు: 1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*
*2) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) కలదు.*
*3) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.* *4×4=16*

1. **మహిళల ఆకాంక్షలు :**

వ్యక్తిత్వం, పౌరసత్వం అన్న కొత్త భావనలు మహిళలను విస్మరించాయి. కులీన కుటుంబాల పురుషులు ప్రజా జీవనంలో ముఖ్యపాత్ర పోషించేవాళ్ళు. తమ కుటుంబాలలో వాళ్లే నిర్ణయాలు తీసుకునేవాళ్లు. కుటుంబ వ్యాపారాలలో, ప్రజా జీవనంలో తమకు వారసులుగా తమ కొడుకులకు చదువు చెప్పించేవాళ్లు. కొన్ని సందర్భాలలో చిన్న కొడుకులను చర్చిలో చేర్పించేవాళ్లు. మహిళలు తెచ్చిన కట్నాన్ని కుటుంబ వ్యాపారంలో ఉపయోగించుకునేవాళ్లు. కానీ తమ భర్తలు ఆ వ్యాపారాలను ఎలా నడపాలన్న దానితో వాళ్లకు సంబంధం లేదు. వ్యాపార సంబంధాలను బలోపేతం చేసుకోటానికి వివాహాలు తరచు ఉపయోగపడేవి. కూతుళ్ల పెళ్లికి చాలినంత కట్నం సమకూర్చలేకపోతే అవివాహితగా దేవునికి అంకితమైన జీవనాన్ని గడపటానికి వారిని కొన్నిసార్లు కాన్వెంట్లకు పంపించేవాళ్లు. ప్రజా జీవనంలో మహిళల పాత్ర పరిమితంగా ఉండేది. గృహ సంరక్షకులుగానే వాళ్లను చూసేవాళ్లు.

**యూరప్‌లో మహిళల పాత్రను వ్యాఖ్యానింపుము ?**

**(లేదా)**

**భీతావహ పాలన :**

1793–1794 మధ్యకాలాన్ని భీతావహ పాలనగా పేర్కొంటారు. తీవ్ర నియంత్రణ, శిక్షల విధానాన్ని రాబిస్పియర్ అనుసరించాడు. రిపబ్లిక్‌కి 'శత్రువులు'గా అతడు భావించిన వాళ్లందరినీ – ఒకప్పటి కులీనులు, మత గురువులు, ఇతర రాజకీయ పార్టీల సభ్యులు,

అతడి పద్ధతులలో ఏకీభవించని అతని పార్టీ సభ్యులను సైతం అరెస్టు చేసి, జైలుకి పంపించి విప్లవ ట్రిబ్యునల్ ద్వారా విచారించేవాళ్లు. వాళ్లు 'దోషులు' గా న్యాయస్థానం నిర్ణయిస్తే గిల్లెటిన్ ద్వారా చంపేసే వాళ్లు. వేతనాలు, ధరల మీద కూడా పరిమితి విధిస్తూ రాబిస్పియర్ ప్రభుత్వం చట్టాలు చేసింది. మాంసం, రొట్టెలకు రేషను విధించారు. రైతులు పండించిన ధాన్యాన్ని పట్టణాలకు రవాణా చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మేలా నిర్బంధించేవారు. ఖరిదైన తెల్ల పిండి (మైదా) వాడటాన్ని నిషేధించారు. ప్రజలందరూ మొత్తం గోధుమ పిండితో చేసిన రొట్టెలను మాత్రమే తినాలి. చర్చిలను మూసివేసి వాటి భవనాలను సైన్యానికి, ప్రభుత్వ కార్యాలయాలకు ఇచ్చివేశారు.

**'భీతవహ పాలన' అనే శీర్షిక క్రింద ఉన్న పేరాను చదివి, దానిపై వ్యాఖ్యానించండి ?**

2. 1776 జూలై 4 న ఫిలడెల్ఫియాలో జరిగిన మూడవ కాంగ్రెసు సమావేశంలో థామస్ జెఫర్‌సన్ రూపొందించిన స్వాతంత్ర్య ప్రకటనను ఆమోదించారు. ఈ ప్రకటన మానవులందరూ సమానులుగా సృష్టింపబడ్డారని, సృష్టికర్త ప్రతి ఒక్కరికీ జీవించేహక్కు, స్వేచ్ఛ, ఆనందాన్ని అన్వేషించే హక్కులు వంటి కొన్ని హక్కులను ఇచ్చాడని పేర్కొంది. 1789 లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం గణతంత్ర రాజ్యాంగాన్ని ఆమోదించింది. జెఫర్‌సన్ ప్రయత్నాలతో రాష్ట్రాల, సమాఖ్య ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన జరిగింది. వాక్ స్వాతంత్ర్యం, మత స్వాతంత్ర్యాలకు సమన్యాయ పాలనలకు హామీ ఇచ్చే హక్కుల చట్టాన్ని చేశారు. దీనితో అమెరికా సంయుక్త రాష్ట్రాల (యు.ఎస్.ఎ) స్థాపన జరిగింది.

***పై పేరాను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.***

1. యు.ఎస్.ఎ. రాజ్యాంగాన్ని ఎప్పుడు అమోదించుకుంది ?
2. స్వాతంత్ర్య ప్రకటనలో ముఖ్య అంశాలు ఏవి ?
3. ఎవరి ప్రయత్నాలతో అధికారాల విభజన జరిగింది ?
4. మూడవ కాంగ్రెస్ సమావేశం ఎక్కడ జరిగింది ?

**(లేదా)**

1516 థామస్ మూర్ రాసిన 'యుటోపియా' ప్రచురితం.

1517 మార్టిన్ లూథర్ తొంభై అయిదు సిద్ధాంతాలను రాశాడు.

1522 బైబిలును జర్మను భాషలోకి లూథర్ అనువదించారు.

1525 జర్మనిలో రైతాంగ తిరుగుబాటు

1543 'శరీర నిర్మాణ శాస్త్రం' అన్న పుస్తకాన్ని ఆండ్రియాస్ వెసాలియస్ రాశాడు.

1559 రాజు / రాణి అధిపతిగా ఇంగ్లాండులో ఆంగ్లికన్ చర్చి ఏర్పాటు.

**పై పట్టికను ఆధారం చేసుకొని క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.**

1. యూటోపియా అనే పుస్తకాన్ని ఎవరు వ్రాశారు.
2. జర్మనీలో రైతాంగ తిరుగుబాటు ఎప్పుడు జరిగింది ?
3. ఆంగ్లికన్ చర్చికి అధిపతి ఎవరు ?
4. 1517 లో జరిగిన సంఘటనను తెల్పుము ?

3. ముద్రింపబడిన పుస్తకాలు మన జీవితాలలో ఇంకా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి అన్న వాక్యంతో మీరు ఏకీభవిస్తారా ? మీ సమాధానానికి కారణాలు తెలపండి ?

**(లేదా)**

ప్రాథమిక హక్కుల అధ్యాయం పూర్తి చేసిన తరువాత ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఏ ప్రజాస్వామిక హక్కుల మూలాలు ఫ్రెంచి విప్లవంలో ఉన్నయో జాబితా తయారు చేయండి ?

4. యూరప్ పటంలో ఇంగ్లాండు, ఫ్రాన్స్, స్వీడన్, ఇటలీ లను గుర్తించుము.

**(లేదా)**

ప్రపంచ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

1. వాస్కోడిగామా ఇండియాకు వచ్చిన దారి. 2. కొలంబస్ వెస్ట్ ఇండీస్‌కు వెళ్ళిన దారి.
3. ఇండోనేషియా దీవులు 4. చైనా

## *సెక్షన్ – 2*

*సూచనలు:* ***1) ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***
***2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.*** ***5×2=10***

5. మానవతా వాద ఆలోచనల్లోని అంశాలు ఏమిటి ?

6. పునర్జీవన కాలం నాటి భవన నిర్మాణంలో రెండు ముఖ్యమైన అంశాలను చెప్పండి ?

7. మహోన్నత లేక రక్తరహిత విప్లవం అంటే ఏమిటి ?

8.

మొదటి ఎస్టేటు

మతాధిపతులు

రెండవ ఎస్టేటు

కులీన వర్గం

మూడవ ఎస్టేటు

| |
|---|
| పెద్ద వ్యాపారస్తులు, వాణిజ్యవేత్తలు న్యాయస్థాన అధికారులు, న్యాయవాదులు |
| రైతులు, చేతివృత్తి కళాకారులు |
| చిన్నరైతులు, భూమిలేని కూలీలు, సేవకులు |

**క్రింది ప్రశ్నలకు పై పట్టిక ఆధారంగా సమాధానాలు వ్రాయుము.**

1. సమాజంలో ఎక్కువ వర్గాల ప్రజలు ఏ ఎస్టేటులో సభ్యులుగా ఉన్నారు ?
2. రెండవ ఎస్టేటులో ఎవరు సభ్యులుగా ఉంటారు

9. సార్వజనీన హక్కుల ప్రకటన వైరుధ్యాలతో కూడుకుని ఉందన్న అభిప్రాయంతో మీరు ఏకీభవిస్తారా ? వివరించండి ?

## *సెక్షన్ - 3*

*సూచనలు:* *1) ఈ క్రింది నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.* *4×1=4*

10. లాంగ్ పార్లమెంట్ ఎన్ని సంవత్సరాలు కొనసాగింది ?
11. ముద్రణా యంత్రాన్ని ఎవరు కనుగొన్నారు ?
12. పల్లెల్లో కంటే పట్టణాలలో కొత్త ఆలోచనలు గురించి తెలుసుకోవడానికి, కొత్త విషయాలు ప్రయత్నించి చూడటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయా ? చర్చించండి ?
13. ఇటలీ పటంలో రోమ్ నగరాన్ని గుర్తింపుము ?

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం - పేపర్ - 2
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

**తరగతి: 9)** **(మార్కులు: 10)** **(సమయం: 30 ని॥**

| విద్యా ప్రమాణాలు | A.S-1 | A.S-2 | A.S- 3 | A.S - 4 | A.S-5 | A.S- 6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 5,6,7,10,11 పార్టు-బి (14-29) | 1 | 2, 8 | 3 | 4, 13 పార్టు-బి 30,31 | 9,12 పార్టు-బి 32,33 | |
| కేటాయించిన మార్కులు | 16 | 04 | 06 | 04 | 06 | 04 | 40 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**విద్యార్థిపేరు:.................................................................క్రమసంఖ్య:..........................................**

## పార్టు - బి

*సూచనలు: 1. సరైన జవాబును ఎన్నుకొని వాటి ఎదురుగా ఉన్న అక్షరాన్ని A,B,C మరియు D లలో ఒక దానిని బ్రాకెట్‌నందు గుర్తించుము.*

*2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.* *20×½=10*

14. ఫ్రెంచి విప్లవ సమయంలో ఫ్రాన్స్ రాజు. ( )
ఎ) లూయీ -XIV బి) లూయీ -XV
సి) లూయీ -XVI డి) లూయీ -XVII

15. ఇంగ్లాండ్‌లో వయోజనులందరికీ ఓటు హక్కు కల్పించిన సంవత్సరం. ( )
ఎ) 1920 బి) 1923 సి) 1926 డి) 1928

16. రోమన్ కాథలిక్ చర్చికి అధిపతియైన పోప్ అధికారాన్ని ధిక్కరించిన బ్రిటన్ రాజులు. ( )
ఎ) ట్యూడర్ బి) సూవర్ట్ సి) ఆరెంజ్ డి) జేమ్స్

17. బాస్టిల్ కోట పతనం 1789. ( )
ఎ) జూలై 14 బి) జూలై 15 సి) జూలై 16 డి) జూలై 18

18. స్వాతంత్ర్య ఆశయంతో అమెరికా, ఇంగ్లాండ్‌ల మధ్య యుద్ధంలో అమెరికాకి సహాయం చేసిన దేశం. ( )

ఎ) స్పెయిన్ బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) భారతదేశం

19. పార్లమెంట్‌ను రద్దుపరచి 11 సంవత్సరములు అది లేకుండా పాలించిన రాజు. ( )

ఎ) జేమ్స్ 1 బి) ఛార్లెస్ – I సి) విలియం డి) ఛార్లెస్ – II

20. సామాజిక ఒప్పందం అన్న పుస్తకాన్ని వ్రాసినది. ( )

ఎ) మాంటెస్క్యూ బి) రూసో సి) మాకివెల్లీ డి) ఎవరూ కాదు

21. ఇంగ్లాండ్, అమెరికాలో ఎన్ని వలసలు స్థాపించింది. ( )

ఎ) 10 బి) 11 సి) 12 డి) 13

22. 1453 లో కాన్‌స్టాంటినోపుల్ పతనం తరువాత గ్రీకు పండితులు భద్రత కోసం ఈ దేశానికి పారిపోయారు. ( )

ఎ) అమెరికా బి) ఇంగ్లాండ్ సి) ఇటలీ డి) స్పెయిన్

23. మైఖెలేంజిలో శిల్పం ప్రసిద్ధమైనది 'పైటా' దీని అర్థం. ( )

ఎ) దయ బి) జాలి సి) కరుణ డి) ప్రేమ

24. చరిత్రకారులు పునరుజ్జీవనం అన్న పదాన్ని ఈ శతాబ్ధం నుండి వాడుతున్నారు. ( )

ఎ) 16 బి) 17 సి) 18 డి) 19

25. ఇటలీలో పునరుజ్జీవన నాగరికత అన్న పుస్తకం వ్రాసినది. ( )

ఎ) ఎరాస్మస్ బి) జాకబ్ బక్‌హర్త్

సి) ఆండ్రియస్ వెసావియస్ డి) డ్యూరర్

26. మానవతావాదం మొదట ఈ దేశంలో ప్రారంభమయినది. ( )

ఎ) ఫ్రాన్స్ బి) ఇంగ్లాండ్ సి) నెదర్లాండ్స్ డి) ఇటలీ

27. మాంచెసా ఆఫ్ మాంటువాగా పిలువబడిన మహిళా రచయిత్రి. ( )
ఎ) ఇసాబెల్లా డియిస్టే బి) కాస్టాంధ్ర ఫెడీల్
సి) మోనాలిసా డి) డిసౌజా


28. ఫ్రెయిస్ ఆఫ్ పాలీ అన్న పుస్తకాన్ని వ్రాసినది. ( )
ఎ) డోనాటెల్లో బి) వెసాలియస్
సి) ఎరాస్మస్ డి) మాకియవెల్లి

29. జాకబ్ బెక్ హర్ట్ ......... దేశానికి చెందినవారు. ( )
ఎ) ఇటలీ బి) ఫ్రాన్స్ సి) స్విట్జర్లాండ్ డి) ఇంగ్లాండ్

30. ఏ శతాబ్దంలో ఎక్కువ పుస్తకాలు ముద్రింపబడ్డాయి. ( )
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18

31. 17 వ శతాబ్ధంలో ముద్రించబడ్డ పుస్తకాలు (సుమారుగా) ( )

1450-1800 మధ్య కాలంలో
యూరప్‌లో ప్రచురితమైన పుస్తకాలు




ఎ) 20 కోట్లు బి) 40 కోట్లు సి) 55 కోట్లు డి) 60 కోట్లు

32. 1453 లో తురుష్కులు కాన్‌స్టాంటినోపిల్ ఆక్రమించడం వల్ల భారతదేశాన్ని ఏ దేశం పరిపాలించడానికి అవకాశం కలిగింది. ( )
ఎ) ఫ్రాన్స్ బి) పోర్చుగీసు సి) హాలెండ్ డి) ఇంగ్లాండ్

33. లియోనార్డో డావిన్సి అద్భుత చిత్రం "లాస్ట్ సప్పర్' అనగా. ( )
ఎ) చివరి భోజనం బి) చివరి ప్రయాణం
సి) చివరి నడక డి) చివరి ప్రయత్నం

* * * * *

SET - II

**Q.No.13**

